
## క్లుప్తంగా

### నృత్య కళాక్షేత్రం ప్రారంభం



**దోమకొండ:** మండల కేంద్రమైన దోమకొండలో గురువారం గడికోట ట్రస్టు ఆధ్వర్యంలో నృత్య కళాక్షేత్రాన్ని ప్రారంభించారు. గడికోట వారసులైన కామినేని అనిల్‌కుమార్, అపోలో ఆస్పత్రుల డైరెక్టర్ కామినేని శోభన ప్రారంభించారు. అనంతరం వారు ఇక్కడి పిల్లలకు శాస్త్రీయ నృత్యం, కూచిపూడి, భరతనాట్యం నేర్పించేందుకు కళాక్షేత్రం ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, గడికోట ట్రస్టు మేనేజర్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

### నిర్లక్ష్యం.. జీవాలకు ప్రాణ సంకటం



**మద్నూర్:** మండల కేంద్రమైన మద్నూర్‌లోని ప్రధాన రహదారిపై తవ్వి వదిలివేసిన గుంతలో గురువారం ప్రమాదవశాత్తు ఎద్దు పడింది. కేబుల్ వైర్లు వేసేందుకు పెద్ద గుంతను తవ్వి పూడ్చకుండా వదిలేయడంతో మూగజీవాలు అందులో పడి తీవ్ర గాయాలకు గురవుతున్నాయి. గుంతలో పడిన ఎద్దు ఇరుక్కుపోయి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. గుంతలో పడ్డ ఎద్దును బయటకు తీసేందుకు స్థానికులు గంటల తరబడి శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారి వెంట నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయించాలని స్థానికులు కోరుతున్నారు.

### వేతనాలు పెంచాలి



**మద్నూర్:** ఐకేపీలో పని చేస్తున్న వీవోఏల వేతనాలు పెంచడంతో పాటు వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం డిమాండ్ చేశారు. వీవోఏలు కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మెకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కరించడంలో సీఎం కేసీఆర్ విఫలం అయ్యారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గజానంద్‌పటేల్, అరవింద్, రమేశ్, సాయిలు, భగవాన్, గంగాధర్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయిలో ప్రతిభ



**బాన్సువాడ రూరల్:** మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు రాంభాస్కర్,పురుషోత్తం పర్యవేక్షణలో విద్యార్థులు ప్రదర్శించిన జిజ్ఞాస ప్రాజెక్టులు రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. ఆంగ్లభాషలో రాత, నైపుణ్యత, నిత్యజీవితంలో అంకెల బంధం అనే జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులు ఎంపికైనట్లు వెల్లడించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు, అధ్యాపకులను ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది వారి అభినందించారు.

### పంచాయతీ కార్యాలయాలకు తాళం



**రాజంపేట:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు మద్దతు తెలిపారు. గురువారం ఆర్గొండ, కొండాపూర్, షేర్ శంకర్ తండా, ఎల్లారెడ్డిపల్లి తండా, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్‌లు లక్ష్మి, స్వాతి, శంకర్ నాయక్, జీవ్లా నాయక్, బీరయ్య సమ్మెకు మద్దతుగా గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేశారు. వారి స్థానంలో నియమించిన ఇన్‌చార్జి కార్యదర్శులను తమ గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటామని వారు ప్రకటించారు.

# తడిసిన ధాన్యం.. రైతన్న దైన్యం

- ధాన్యాన్ని ఆరబోసేందుకు తంటాలు
- కూలీలు దొరక్క ఇబ్బందులు



రాఘవపల్లిలో ఫ్యాన్ గాలితో నూర్పిడి చేస్తూ..



బంజరతండాలో తడిసిన ధాన్యాన్ని ఆరబోసే పనుల్లో నిమగ్నమైన రైతు కుటుంబ సభ్యులు

**నాగిరెడ్డిపేట:** వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో వాటిని ఆరబోసేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. నాగిరెడ్డిపేట మండలంలో ప్రతి గ్రామంలో చూసినా రైతులు ధాన్యం ఆరబోత పనుల్లో నిమగ్నమై కన్పిస్తున్నారు. కూలీలు దొరక్కపోవడంతో కుటుంబ సభ్యులు, వారి పిల్లలతో సహా ఉదయం నుంచి సాయంత్రం వరకు ధాన్యం ఆరబోసే పనుల్లో మునిగిపోయారు. మండలంలోని రాఘవపల్లి శివారులో కార్గం దుర్గయ్య, లక్ష్మి దంపతులు ప్రధాన రహదారిపై టేబుల్ ఫ్యాన్‌ను ఏర్పాటు చేసుకొని ధాన్యాన్ని ఆరబోసే ప్రయత్నం చేశారు. బంజరతండాలో అజ్మీర సర్వన్ తన భార్య స్వరూప, ఇద్దరు పిల్లలు పూజ, గంగోత్రి సహాయంతో కల్లంలో ధాన్యం ఆరబోసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

### ఖర్చులు భరించలేక..



పొలాల నుంచి గాడిదలపై తెస్తున్న ధాన్యం

**నిజాంసాగర్:** పొలాల నుంచి ధాన్యాన్ని తరలించేందుకు ట్రాక్టర్, ఇతర వాహనాల యజమానులు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. దీంతో చేసేది ఏమీలేక కొందరు రైతులు గాడిదలను వినియోగించుకొని ధాన్యాన్ని ఇంటికి చేర్చుతున్నారు. నిజాంసాగర్ మండలంలోని తున్కిపల్లి గ్రామంలో ఉన్న గాడిదల యజమానులకు భలే గిరాకీ పెరిగింది. చుట్టుపక్కల గ్రామాలైన బూర్గుల్, మహమ్మద్‌నగర్, గున్కుల్ గ్రామాల రైతులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని గాడిదల సహాయంతో ఇళ్లకు తరలిస్తున్నారు. గాడిదల ద్వారా ధాన్యాన్ని తరలిస్తున్నందున ఖర్చు కూడా పెద్దగా అనిపించడం లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

## విద్యుత్ ప్రమాదాలు నివారించాలి



విద్యుత్ భద్రతా వారోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్‌బాబు

**బాన్సువాడ:** విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు తగిన భద్రతా సూచనలు పాటించాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్‌బాబు పేర్కొన్నారు. గురువారం బాన్సువాడలో ఆయన సిబ్బందితో కలిసి విద్యుత్ భద్రతా వారోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద పంపు సెట్లను వినియోగించినప్పుడు విద్యుత్ మోటార్, పైపులు తదితర వాటిని తాకకూడదని సూచించారు. వర్షం వచ్చినప్పుడు పొరపాటున వాటికి విద్యుత్ ప్రసారం అయ్యే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా కరెంటు తీగలు వేలాడుతుంటే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షించుకోవాలని, భద్రతా సూచనలను పాటిద్దామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఈలు గంగయ్య, కామేశ్వర్‌రావు, ఏడీఈలు శ్రీనివాసులు, రామకృష్ణ, ఏఈలు నాందేవ్, అనీల్‌కుమార్, శిరిష్ పాల్గొన్నారు.

### ఉపాధి పనుల తనిఖీ



**నాగిరెడ్డిపేట:** మండలంలోని లింగంపల్లికలాన్, రాఘవపల్లిలో చేపడుతున్న ఉపాధి పనులను గురువారం ఎంపీడీవో రఘు పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వనజ, ఫీల్డ్ అసిస్టెంట్లు అంజయ్య, సంగమ్మ ఉన్నారు.

### ఎంసీహెచ్ పరిశీలన



**బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలోని మాతశిశు సంరక్షణ ఆస్పత్రిని గురువారం ట్రెయినీ కలెక్టర్ సివేంద్ర ప్రసాద్ సందర్శించారు. ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీసారు. బాలింతలతో మాట్లాడారు. రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలే లక్ష్యంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి సుపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్, వైద్యులు సుధ, సిబ్బంది ఉన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

**కామారెడ్డి అర్బన్:** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా స్థానిక కర్షక్ బీఎడ్ కళాశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు, జిల్లా అధ్యక్షుడు వి.మహేష్‌గుప్తా, కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ప్రతినిధులు జమీల్ హైమద్, జి.ప్రసాద్, అనిల్, కిరణ్, ఎం.రాజిరెడ్డి, చంద్రశేఖర్, రమణ, చందు, గఫుర్ శిక్షక్, డాక్టర్ ర షీద్, బషీర్ పాల్గొన్నారు.

### సోలార్ విద్యుత్ పనితీరు భేష్



**నస్రుల్లాబాద్(బాన్సువాడ):** మండలంలోని అంకోల్ క్యాంపులో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ పని తీరును ట్రైనీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటిలో విద్యుత్తు ఆదా విషయంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అంకోల్ క్యాంపును ఎన్నుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రమణ, డీపీఎం సుధాకర్ పాల్గొన్నారు.

## మద్దతు ధర కల్పిస్తాం



కొమలంచలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ



రాంపూర్‌లో..

**సాక్షి, నెట్‌వర్క్:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తామని పలు సహకార సంఘాల అధ్యక్షులు రైతులకు హామీ ఇచ్చారు. నిజాంసాగర్ మండలం కొమలంచ, గిర్నితండాల్లో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్, పిట్లం మండలం రాంపూర్‌లో సహకార సంఘం చైర్మన్ శపథంరెడ్డి, రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లిలో ఆర్గొండ సొసైటీ చైర్మన్ కందిశివరాములు, లింగంపేట మండలం ముస్తాపూర్‌లో సర్పంచ్ మమత ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నస్రుల్లాబాద్ మండలం సంగం గ్రామంలో ఎంపీపీ పాల్త్య విఠల్, సర్పంచ్ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ దివిటి శ్రీనివాస్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.



నస్రుల్లాబాద్‌లో..



ముస్తాపూర్‌లో..

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**పెద్దకొడప్‌గల్:** మండలంలోని అంజనీ గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చిరాం తండాకు చెందిన లక్ష్మణ్‌కు సీఎంఆర్‌ఎఫ్ పథకం కింద మంజూరైన చెక్కును ఎంపీపీ ప్రతాప్ రెడ్డి గురువారం అందజేశారు. నాయకులు సాయగౌడ్, కాశీనాథ్, రంజిత్, దుర్గాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం వెంటనే ఇవ్వాలి



మాచారెడ్డిలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు



దోమకొండలో తహసీల్దార్‌కు వినతి..

**మాచారెడ్డి:** వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం మాచారెడ్డిలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ నాయక్ ,రామ్ చంద్రం, రాజిరెడ్డి, భాస్కర్ గౌడ్, బన్సి లాల్, సంజీవ్, శంకర్, తిరుపతి, గంగయ్య, భూమయ్య నవీన్ గౌడ్, లింగం, రాజలింగం పాల్గొన్నారు.

**దోమకొండ:** వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని దోమకొండలో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కౌశిక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి అబ్రబోయిన రాజు, నాయకులు సీతరం మధు, ప్రసాద్, రమాకాంత్,గోపాల్‌రెడ్డి, రాములు, సిద్దారెడ్డి, నర్సింలు, బాల్‌రాజ్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యోగులకు తీవ్ర అన్యాయం

- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు నిరాశ
- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ



కామారెడ్డిలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

**కామారెడ్డి టౌన్:** కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర నిరాశ ఎదురౌతోందని కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కొన్ని రోజులుగా చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో నాలుగేళ్లుగా వెట్టి చాకిరి చేయించుకుంటున్నా ఉద్యోగాలను రెగ్యులర్ చేయకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఉద్యోగులకే కాకుండా యువకులు, నిరుద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, భీమ్‌రెడ్డి, లింగారెడ్డి, ఐరేని సందీప్, గోనె శ్రీనివాస్, చందు, పంపరి లక్ష్మణ్, రాజు, ప్రవీణ్, సల్మాన్, వైద్య కిషన్, వెంకటేష్, గంగాధర్ పాల్గొన్నారు.

**ప్రభుత్వం దిగిరాక తప్పదు**

**సాక్షి, నెట్‌వర్క్:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం దిగిరాక తప్పదని జూనియస్ పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో వారు చేపట్టిన సమ్మె గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. పలుచోట్ల వంటా వార్పూ చేస్తూ శిబిరాల్లోనే సహపంక్తి భోజనం చేశారు. నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్, ఇతర ప్రజాప్రతినిధులు సమ్మెకు మద్దతు తెలిపారు.



పిట్లంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు..



గాంధారిలో..

## ఆధ్యాత్మికం

**ఘనంగా మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన**





**కామారెడ్డి రూరల్:** యాదవ సంఘం నాయకులు మున్సిపల్ పరిధిలో నిర్మించిన ఆలయంలో శ్రీ మల్లికార్జున స్వామి, మేడాలమ్మ, గొల్లకేతమ్మ విగ్రహాలను గురువారం ప్రతిష్ఠించారు. ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, నిట్టూ వేణు గోపాల్ రావు, కౌన్సిలర్లు పడిగే సుగుణ, కాసర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**శ్రీనివాసుడి కల్యాణం**



**రాజంపేట:** మండల కేంద్రమైన రాజంపేటలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీనివాసుడి కల్యాణం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చక్రతీర్థం, రథోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు మహేష్‌పంతులు, బొర్రనరేష్, కిర ణ్‌కుమార్, పందుల స్వామి, కొప్పుల నరేష్ పాల్గొన్నారు.

**నరసింహస్వామి జయంతి**


**మాచారెడ్డి:** మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, ఈవో ప్రభు పాల్గొన్నారు.

**గంగమ్మకు బోనాలు**



**నిజాంసాగర్:** మండలంలోని నర్వ గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. సాయంత్రం నిర్వహించిన జాతరలో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు విఠల్, అంజయ్య, కిష్టయ్య, బాలయ్య, అంజయ్య, రమేష్ పాల్గొన్నారు.

**కుప్రియాల్‌లో..**



**సదాశివనగర్:** మండలంలోని కుప్రియాల్ గ్రామంలో గ్రామ దేవతలకు బోనాలను ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ్‌గౌడ్, ఎంపీటీసీ స్వరూప భూంరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**యాజమాన్యం దిగొచ్చే వరకు ఉద్యమిస్తాం**

**భిక్కనూరు:** ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యం దిగివచ్చి పర్యావరణ పరిరక్షణకు చొరవ చూపే వరకు ఉద్యమం కొనసాగిస్తామని మండలంలోని కాచాపూర్ గ్రామస్తులు గురువారం ప్రతిజ్ఞ చేశారు. ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలు గురువారం నాటికి పదవ రోజుకు చేరాయి. నిరసన దీక్షలో స్థానికులు పాల్గొన్నారు.

**వాహనాల తనిఖీ**

**తాడ్వాయి:** మండల కేంద్రంలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాల్లేని వాహన యజమానులకు, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు.

**రైతుల పక్షాన నిలబడితే అరెస్టు చేస్తారా?**

**కామారెడ్డి టౌన్:** రైతుల పక్షాన నిలబడితే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని బహుజన ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధిరాములు, టీజేఎస్ జిల్లా కన్వీనర్ కుంబాల లక్ష్మణ్ యాదవ్‌కు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షానికి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి సెక్రటేరియట్‌కు బయలుదేరిన వారిని అరెస్టు చేయడం శోచనీయం అని వారు పేర్కొన్నారు.

**మాజీ ఉప సర్పంచ్ మృతి**

**భిక్కనూరు:** మండలంలోని పెద్దమల్లారెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఎల్లగొని రాజగౌడ్ (46) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కొంతకాలంగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

**పనులు నాణ్యతతో చేపట్టాలి**

**రాజంపేట:** మండల కేంద్రంలో ఉన్న ఊర చెరువు పాత అలుగు మరమ్మత్తు పనులను గురువారం నీటిపారుదల శాఖ డీఈ సుష్మ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

**మహిళ అదృశ్యం**

**మద్నూర్:** డోంగ్లీ మండల కేంద్రంలోని బంధువుల ఇంటికి వెళ్లిన దోండుబాయి అదృశ్యమైనట్లు గురువారం ఫిర్యాదు అందిందని ఎస్సై క్రిష్ణారెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మహారాష్ట్రలోని అలూర్‌కు చెందిన దోండుబాయి డోంగ్లీలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చింది. బుధవారం అర్ధరాత్రి ఆమెకు, బంధువుల మధ్య గొడవ జరగడంతో ఎవరికీ చెప్పకుండా దోండుబాయి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు.

**సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**నస్రుల్లాబాద్:** గీత కార్మికులకు ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నందున గౌడ సంఘం అధ్వర్యంలో కార్మికులు గురువారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు లక్ష్మినారాయణగౌడ్, మల్లాగౌడ్, నర్సింలు గౌడ్, రామాగౌడ్, సాయాగౌడ్, యాదగిరి గౌడ్, శ్రీధర్‌గౌడ్, దస్తాగౌడ్, పండరి గౌడ్, బాలమల్లు గౌడ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన ఆరెపల్లి సర్పంచ్**

**కామారెడ్డి టౌన్:** రాజంపేట మండలము ఆరెపల్లి సర్పంచ్ కొమ్ము యాదగిరి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షించి బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు.